# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 32 | శనివారం, 14 సెప్టెంబర్ , 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-


# ఇండోర్ తరహాలో అద్భుతమైన సిటీగా గ్రేటర్ ను తీర్చిదిద్దాలి




- ఇందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించండి
- ఆదాయ వనరులను పెంచుకునేందుకు ఇండోర్ కార్పొరేషన్ ను సందర్శించండి
- హైదరాబాద్ నగరాన్ని పూర్తి క్లీన్ సిటీగా మారాలి
- గడువు లోగా అభివృద్ధి పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టండి
- తప్పుడు నివేదికలు ఇచ్చే అధికారులపై చర్యలు తప్పవు
- గ్రేటర్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి

03లో

గ్రేటర్ హైదరాబాద్ ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అవసరమైన పక్షంలో మున్సిపల్ విభాగపు అధికారులు ఇండోర్ కు వెళ్లి అధ్యయనం చేయాలని అన్నారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. ఏయే ఏజెన్సీలు, స్వచ్ఛంద సంస్థలు అక్కడ పనుల్లో పాలుపంచుకున్నాయో తెలుసుకొని చర్చలు జరపాలని, వీలైతే వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఇండోర్ కార్పొరేషన్ ఆదాయ వనరులెలా సమీకరిస్తుందనే వివరాలు కూడా తెలుసుకోవాలని చెప్పారు.

హైదరాబాద్ అభివృద్ధితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలీ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మడకశిర నియోజకవర్గం హెూటల్ టిఆర్ అంజప్ప మడకశిర అర్బన్ సిఐ గా రామారావు బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కలిశారు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు సుజల స్రవంతి త్రాగునీరు ప్రారంభించారు అలానే నిన్నటి రోజు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ పంచాయతీ ఆఫీసులకు గాను చెత్త శుభ్రం చేయుటకు 30 ట్రాక్టర్లను రిలీజ్చేయడం జరిగింది నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఉన్న నా నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉండకూడదు అని ప్రతి విషయాన్ని పరిశీలించి ప్రజలు ఏమి ఆశిస్తే దాన్ని వెంటనే సాల్వ్ చేయడం జరుగుతుంది మడకశిర నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు నియోజకవర్గంలో ఐదు మండలాలు ఎక్కడ నీటి సమస్య ఉందన్న అక్కడ వెంటనే స్పందిస్తూ సమస్యని క్లియర్ చేస్తున్న సమయంలో ప్రజలు చాలా ఆనంద వ్యక్తం చేస్తున్నారు మాకు ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నాం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు లీడర్లు పాల్గొన్నారు



## ఢిల్లీ లిక్కర్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్



## జమ్మూకశ్మీర్‌లో కాల్పులు ఇద్దరు జవాన్లు మృతి



జమ్ముకశ్మీర్‌లో మరోసారి కాల్పుల జరిగియాయి. కొండ ప్రాంతాలైన కిష్త్వార్ జిల్లాలో శుక్రవారం ఉగ్రవాదులతో జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఆర్మీ జవాన్లు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు. చిత్రులోని నైదం గ్రామం సమీపంలో ఉగ్రవాదులు ఉన్నారని సమాచారం అందుకున్న భారత సైన్యం మరియు జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలపై దాడి జరగడంతో నలుగురు జవాన్లు గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని సమీపంలోని కమాండ్ ఆసుపత్రికి తరలిస్తుండగా ఇద్దరు మరణించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందచేస్తున్న ప్రముఖులు



వరద బాధితులను ఆదుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చిన మేరకు ప్రముఖులు, దిగ్గజ సంస్థలు, సెలబ్రిటీలు, ఉద్యోగులు, నాయకులు, భారీగా సిఎం సహాయనిధికి విరాళాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే వరద బాధితులను ఆదుకోవడంలో భాగంగా ప్రఖ్యాత డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ సంస్థ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 కోట్ల విరాళాన్ని అందించింది. రెడ్డీస్ ల్యాబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.నారాయణ రెడ్డి సచివాలయంలో శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డిను కలిసి ఈ విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల కోసం ఔదార్యం చాటుకున్న రెడ్డీస్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. సిఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీతదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి రేవంత్ రెడ్డి నిర్ణయం




- సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు
- వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకోవాలి
- హెూంగార్డ్ తరహాలోనే ట్రాన్స్‌జెండర్లకు ఈ విధులు అప్పగించాలి
- విధుల్లో ఉండే ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక యూనిఫాం ఉండాలి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఎం రేవంత్

## భారీ వర్షాలతో రూ.75 కోట్ల నష్టం కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్

సూర్యాపేట(కలెక్టరేట్), సెప్టెంబరు 13: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో అపార నష్టం జరిగిందని, అందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టంపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపినట్టు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ మొత్తంగా రూ.75 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. కోదాడ మునిసిపాలిటీ పరిధి లో యర్రమళ్ల వెంకటేశ్వర్లు, నాగం మురళీకృష్ణ వరదల్లో మృతి చెందారని, వారికి ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించామన్నారు.



## కౌశిక్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలి

- గతంలో సమిధలైన బిఆర్ఎస్ నేతల జాబితాలో కౌశిక్‌రెడ్డి చేరతారు
- బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి
- కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి
- బిఆర్ఎస్ చేతిలో ఎంతోమంది
- తెలంగాణ ఉద్యమకారులు మోసపోయారు
- బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాయకుల ఫైర్

03లో



# ఏచూరి మరణం వాపక్ష పార్టీలకు తీరనిలోటు

**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు**

నల్లగొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : అఖిలభారత సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్నటి రోజున తుది శ్వాస విడిచారు. ఆయన మరణానికి సిపిఎం నిడమనూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిడమనూరులో సంతాపాన్ని ప్రకటించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ, కామ్రేడ్ ఏచూరి మరణం యావత్ దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని, దేశం ఒక మంచి మేధావి కోల్పోయిందని, పేదల కోసం కష్టజీల కోసం కార్మికుల కోసం రైతుల కోసం ఆయన దేశవ్యాప్తంగా అనేక పోరాటాలను ఉద్యమాలను రూపొందించారని కోమపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఐక్యతకు దేశంలో ఆయన కీలక భూమిక పోషించారని వారు అన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై విద్యార్థి యువజన సంఘాలలో, క్రియాశీలకంగా పని చేశారని, జేఎన్యు యూనివర్సిటీ నాయకునిగా, ఆ తర్వాత అంచలంచెలుగా ఎదిగి,, సిపిఎం సభ్యునిగా.. వరుసగా మూడుసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని వారన్నారు. దేశ రాజకీయాలలోప్రజా సమస్యల పట్ల మంచి అవగాహన ఉన్నటువంటి నాయకుడని, రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా ఉండి పార్లమెంటుకు అనేక సలహాలు సూచనలు చేశారని, ఏచూరు లాంటి మేధావి,ప్రజా సమస్యల పట్ల, కార్మికుల రైతుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగినటువంటి ఏచూరి ప్రసంగం వినడానికి పార్లమెంటులో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆయన సూచనల కోరకు ఎదురుచూసే వారిని వారన్నారు. అనేక భాషల్లో ప్రావీణ్యం ఉన్న గొప్ప మేధావుని,



అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాయని, అనేక దేశాల కమ్యూనిస్టు నాయకులతో కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణానికి సలహాలు సూచనలు, చర్చలు చేసే వారిని వారు తెలిపారు. ఆయన స్వతహాగా తెలుగు వారైనప్పటికీ తండ్రి ఉద్యోగ వృత్తిరీత్యా ఢిల్లీకి వెళ్లిపోయి స్థిరపడ్డారని, పూర్వ విద్యాభ్యాసం హైదరాబాద్ లో కొనసాగిందని, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చే వారిని తెలిపారు. మతోన్మాదుల పట్ల మతతత్వ విధానాల పట్ల ఆయన పూర్తి కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి నిలబడ్డారని, మతోన్మాదుల పట్ల స్పష్టమైన అవగాహనతో దానివల్ల వచ్చే ప్రమాదాలను పరిణామాలను ఆయన స్పష్టంగా దేశ ప్రజానీకానికి తెలియజేశారని, దేశం పట్ల ముందు చూపు ఉన్న మహా మేధావిని కోల్పోయిందని వారు అన్నారు. ఏచూరి మరణానికి సంతాపని ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, కొంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజ్, కోమండ్ల ఆంజనేయులు, మారయ్య, బొజ్జ యేసు,చంద్రయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు

# అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓపై ఫిర్యాదు

**– ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు**

మహబూబాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : మహబూబాబాద్ డీఈవో కార్యాలయంలో రాజేశ్వర్ ను కలిసి ఎంఈఓ ఫుల్ చంద్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ, ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న ఫుల్ చంద్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, జిల్లాలో విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తూ, గిరిజన సంఘాల నాయకులు తప్పుదోవ పట్టిస్తున్న ఒక గిరిజన మహిళను అన్యాయానికి గురి చేస్తున్న ఎంఈఓ ఫుల్ చల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కురివి మండలం టేకుల తండా గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు వీరభద్రం. ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ ఎం. ఎంపీపీ ఎస్ పెద్ద కృష్ణాపురం మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుడికి గత 30 సంవత్సరాల క్రితం రేపుల తండా కు చెందిన గుగులోతు సుగుణ అనే మహిళతో వివాహం జరిగింది. వారిద్దరికీ ఇద్దరు సంతానం కలిగింది. అనంతరం ఇద్దరి మనస్పర్ధలవల్ల ఒకరికొకరు దూరంగా ఉంటూ సుగుణ ఒంటరిగా ఉంటూ తనతో పాటు తన కుమారునితో కలిసి జీవనం కొనసాగుతున్న తరుణంలో గుగులోతు వీరభద్రం తన మొదటి భార్య అయిన సుగుణకు విడాకులు ఇవ్వకుండానే చట్టానికి విరుద్ధంగా గుగులోతు సరోజ అనే మహిళను రెండవ పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం మేఘన మరియు రాజేశ్వరి వీరి ముగ్గురి పేర్లను తన హెల్త్ కార్డులో వీరభద్రం నమోదు చేయించుకున్నాడు. ఇట్టి విషయంపై గత 20 సంవత్సరాల పోరాటం చేస్తున్న కూడా వీరభద్రం తన డబ్బు బలంతో, రాజకీయ బలంతో వ్యవస్థను, అధికారులను తప్పుడుదోవ పట్టించుకుంటూ వచ్చాడు. ఈ విషయంపై గుగులోతు సుగుణ లంబాడి సంఘాల నాయకులను కలిసి తనకు న్యాయం చేయాలని విన్నవించుకోగా కుల సంఘాల నాయకులు అప్పటి డీఈఓ ను కలిసి సుగుణతో వినతి పత్రం అందజేసిన అనంతరం సంబంధిత ఎంఈఓ కు పూర్తిస్థాయిలో విచారణ చేయమని మేము రూపంలో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ నిర్లక్ష్యంగా వహిస్తూ ఒక నెల తర్వాత టేకుల తండా నల్లెల గ్రామం కు వెళ్లి తండ ప్రజల సమక్షంలో ప్రజా దర్బార్ రూపంలో విచారణ చేసిన అనంతరం ఎంఈఓ ఫుల్ చంద్ మరల ఉపాధ్యాయుడు అయిన వీరభద్రం వద్ద వెళ్లి అతనితో లోపాయికారంగా మాట్లాడుకుని, లంచాలకు కక్కుర్తి పడి టేకుల తండాలో ప్రజల సమక్షంలో జరిగిన విచారణను వదిలేసి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుడు వీరభద్రం ఇచ్చిన వాంగ్మూలం మాత్రమే రిపోర్టులో అసంపూర్తిగా డీఈవో కు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో గుగులోతు సుగుణ మరియు కుల సంఘాల నాయకులైన మేము అభ్యంతరం తెలియజేయగా గత నెల 24 న ఆర్ సి నెంబర్ 2065/ ఎ3/2024, రెండవసారి మేమో



రూపంలో మరల సమగ్రమైన విచారణ చేయమని డిఈఓ కోరగా ఈ విషయంలో జాప్యం అవుతున్నండడంతో శుక్రవారం డీఈఓను వివరణ అడగగా సంబంధించిన రిపోర్టు ఇంకా రాలేదని తఅన్నారని,ఈ విషయంలో ఎంఈఓ ఫుల్ చందు ను ఫోన్ చేసి అడగగా అట్టి రెండవ మెమో నాకు అందలేదని తప్పు దోవ పట్టిస్తున్నాడని. ఈ విషయంలో డీఈఓ ఆఫీస్ లో అవుట్ వార్డులో పరిశీలిం గత నెల 24 న ఎంఈఓ కు ముట్టినట్లు తేలింది. ఈ విధంగా కుల సంఘాల నాయకులను మరియు ఒక గిరిజన మహిళ ను తప్పుదోవ పట్టిస్తూ, లంచాలకు ఆశపడి తప్పుడు రిపోర్టు లను అందిస్తూ జిల్లా విద్యాశాఖ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఫుల్ చందు పై వెంటనే చర్యలు తీసుకొని గిరిజన మహిళ గుగులోతు సుగుణకు సమగ్రమైన విచారణ రిపోర్టు ఇప్పించి న్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ నుండి డిమాండ్ చేస్తున్నామని. లేని పక్షంలో భవిష్యత్తులో ఎంఈఓ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్, మంగీలాల్ నాయక్, బాధిత మహిళ గుగులోతు సుగుణ తదితరులు పాల్గొన్నారు

# సీతారాం ఏచూరికి ఘన నివాళులు

**– చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ**

కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి మంకమ్మతోటలోని జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరమని దేశం ఒక పెద్ద దిక్కుని కోల్పోయిందని ఆయన అన్నారు. సీతారాం ఏచూరి గారు విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడేవారని ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఆయన ఉన్నత విద్యాని అభ్యసించారని ఆ తరుణంలో యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా ఆయన పనిచేశారు. యూని వర్సిటీకి ఎమర్జెన్సీ సమయంలో ప్రధాని ఇందిరా గాంధీ వైస్ ఛాన్సలర్ గా వ్యవహరించిన సమయంలో ఆమెతోనే ఆమె పక్కన ఉండి మరి ప్రధాన మంత్రి వీసీగా ఉండకూడదని విద్యార్థుల తరపున అభ్యర్థనని ఆమెకు విన్నవించారు ఆమె చేత సైతం రాజీనామా చేయించారు. మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తిగా నిత్య విద్యార్థిగా ఎప్పుడు పుస్తకాలను చదువుతూ ఎంతోమందికి ఆదర్శంగా ఆయన నిలిచారని తెలియజేశారు. దేశం మంచి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, మార్క్సిస్టు మహనీయుడు సీతా రాం ఏచురి గారికి విప్లవ జోహార్లు జిల్లా కమిటీ తరపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా




అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు తిప్పరపురోహిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ ,సందేశ్ ,త్రిష తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే సంక్షేమ హాస్టల్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : బిసి హాస్టల్ విద్యార్థులకు మెస్ , నిర్వహణ బిల్లులను , భవనాలు అద్దె కిరాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని నల్గొండ జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్ కు కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లతో కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థుల కు కనీస మౌలిక వసతులను కల్పించటం తో పాటు , అనేక మంది విద్యార్థులు హాస్టళ్లలో ఇబ్బందులు పడుతూ ప్రాణాలు సైతం కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. పక్కాభవనాలను నిర్మించే విధంగా తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకుని పోరాటం చేస్తామని హెచ్చరించారు.




# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఘనపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : నియోజకవర్గం జఫర్గఢ్ మండలం తిమ్మాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడిమాల సురేష్ కుమార్ తండ్రి కోడిమాల నాగయ్య ఇటీవల మరణించడంతో శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డిటినేటర్లకు అనుమతులు నిలిపివేయాలి

- ప్రజల ప్రాణాలను, పర్యావరణాన్ని కాపాడండి
- అనుమతులు జారీచేస్తే అధికారులు అధికార పార్టీ నేతలే బాధ్యత వహించాలి
- ప్రజా చైతన్యంతో ఉద్యమాలను ఉధృతం చేస్తాం
- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు



బుగ్గారం / జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : జగిత్యాల జిల్లా బుగ్గారంలో డిటోనేటర్ ల (బాంబుల) గోదాం అనుమతులు ఎక్కడి కక్కడ నిలిపి వేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు అయిన విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి సంబంధిత అధికారులను, అధికార పార్టీ నేతలను కోరారు. బుగ్గారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆయన గ్రామస్తులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన జక్కుల లింగన్న తో పాటు మరికొందరు వ్యక్తులు ఈ బాంబుల గోదాం నిర్మాణం కోసం పరోక్షంగా కృషి చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. వెంటనే వారి – వారి ప్రయత్నాలు మానుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మీరు గ్రామానికి, ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేసిన వారు అవుతారని ఆయన సూచించారు. జక్కుల లింగన్న అనే వ్యక్తి తన భూములను బాంబుల గోదాం నిర్మాణం కోసం విక్రయించడం వెంటనే మానుకోవాలన్నారు. మీ సొంత ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పనులు చేయడం తగదన్నారు. డిటోనేటర్ ల గోదాం కు భూములు విక్రయించడం, అనుమతుల కొరకు ప్రయత్నాలు చేయడం, పరోక్షంగా సహకరించడం జక్కుల లింగన్న కు, ఇతర వ్యక్తులకు తగదన్నారు. వెంటనే వారి వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలు తగు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వివిధ శాఖల అధికారులు దయచేసి ఇలాంటి ప్రాణాంతక డిటోనేటర్ లకు, బాంబుల గోదాం నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు జారీ చేయవద్దని, వెంటనే ఆ ప్రక్రియను నిలిపి వేసి ప్రజల ప్రాణాలు, పర్యావరణాన్ని, వణ్య ప్రానులను కాపాడాలని ఆయన కోరారు. ఒకవేళ ఎలాంటి అనుమతులు జారీ అయినా, నాయకుల ప్రయత్నాలు అలాగే కొనసాగినా ప్రజా వ్యతిరేకతతో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ప్రజా చైతన్యంతో ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజల ప్రాణాలకే ముప్పు కలిగించే బాంబుల గోదాం పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేణి రాగన్న, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, కోశాధికారి సీగిరి అంజన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, మాజీ సర్పంచ్ మసర్థి రాజిరెడ్డి, ఏలేశ్వరం గౌరీ శంకర్, దసర్తి పూర్ణ చందర్, మసర్తి అశోక్, పోచమ్మ ఆలయాల కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య, నాయకులు పొనకంటి కైలాసం, జంగ రవి (రమేష్), భారతపు రమేష్, చింతపండు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి మిషన్ భగీరథ కార్మికుల నిరవధిక సమ్మె



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం పానగల్లులోని మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు కు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీటి శుద్ధి కేంద్రాల దగ్గర ఉన్న సబ్ స్టేషన్ల నిర్వహణ కాంట్రాక్టర్ ఎస్.కె ఎలక్ట్రిషన్ కాంట్రాక్టర్ ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని గతంలో నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా, రక్షణ పరికరాలు టార్చిలైట్, బూట్లు, గ్లౌజులు, కల్పించడం లేదని అన్నారు .ప్రమాదకరమైన సబ్ స్టేషన్ల పని చేస్తున్న కార్మికులకు కనీస రక్షణ పరికరాలు కల్పించకపోవడం సిగ్గుచేటని అన్నారు. నీటి శుద్ధి కేంద్రాలలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు నీటి సరఫరా చేస్తున్న లైన్మెన్ లకు మూడు ,నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికీ పెండింగ్ వేతనాలు ఇతర సమ స్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 26 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు ఎస్ ఈ, ఇంజనీర్ అధికారులు, కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నాయకుల మధ్య జాయింట్ మీటింగ్ జరిగి ఈనెల 25 నాటికి 8నెలల పెండింగ్ వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా రక్షణ పరికరాలు కల్పించడాని కి అంగీకరించడం జరిగింది. ఒప్పందం అతిక్రమిస్తే 26 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు కుడుతాల సైదులు ఉయ్యాల మురళి బత్తుల వెంకటేశం, హతిరామ్ వెంకటేష్, అరుణ్ కుమార్ సురేష్ నిమ్మలగోటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికి తీరనిలోటు

**– జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం**

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజా తంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు సయ్యద్ హాశం అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్ జక్కుల పుష్ప భవన్ దగ్గర కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు.ఇతని ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదే నరసింహ, శాఖ కార్యదర్శి పాక లింగయ్య నోముల యాదయ్య పాక మల్లయ్య లింగయ్య మేడిశెట్టి నరేష్, సల్వోదు సైదాచారి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.



# ఇండోర్ తరహాలో అద్భుతమైన సిటీగా గ్రేటర్ ను తీర్చిదిద్దాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్ లో అయిదేండ్ల కిందట కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద 811 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టారని, వాటి నిర్వహణను మాత్రం పట్టించుకోవటం లేదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ తో కాంట్రాక్టు గడువు ముగిసిపోతుందని, అందుకే రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీలను ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. గడువులోగా అన్ని రోడ్ల పనులను పర్యవేక్షించి, వెంటనే బాగు చేయించాలని చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి 15 రోజుల్లోగా తనకు పూర్తి నివేదికను అందించాలని సీఎం ఆదేశించారు. తప్పుడు నివేదికలు ఇస్తే అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లతో పాటు చెత్త సేకరణపై జీహెచ్ఎంసీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరించేలా పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అవసరమైతే జీఐఎస్, క్యూ ఆర్ స్కాన్ లాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీలో నిరంతరం జరిగే పనులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా నిధుల సమీకకరణకు కూడా స్పష్టమైన ప్రణాళికలు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పుడున్న బకాయిల చెల్లింపులకు అవసరమైన నిధులను తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవాలని చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గాలతో పాటు, ఇప్పుడున్న లొసుగులను సవరించుకోవాలని అన్నారు. జీహెచ్ఎంసీ ఆస్తుల నుంచి వచ్చే అద్దెలు, అడ్వర్ టైజ్ మెంట్లు, హోర్డింగ్ ల ద్వారా వచ్చే ఆదాయం వస్తుందా.. లేదా కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు. మూసీ రివర్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో సేకరించే స్థలాల్లో ఉన్న నివాసితులకు పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ఎక్కడా తమకు అన్యాయం జరిగిందని నిర్వాసితులు బాధ పడకుండా, వారికి భరోసా కల్పించాలని చెప్పారు. పునరావాస కాలనీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా.. లేదా అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. చెర్లపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తున్నందున, పరిసర ప్రాంతాల నుంచి స్టేషన్ కు చేరుకునే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న అటవీ శాఖ భూమిని, పరిశ్రమల విభాగం భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అక్కడున్న పరిశ్రమలను మరో చోటికి తరలించాలని చెప్పారు. స్టేషన్ ముందు పార్కింగ్, కమర్షియల్ జంక్షన్ కు వీలుగా అప్రోచ్ రోడ్లు డిజైన్ చేసుకోవాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్ జెండర్ల సేవలు హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాన్స్ జెండర్ లను వలంటీర్లుగా నియమించుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు హోమ్ గార్డ్స్ ప్రస్తుతం సిటీలో ఈ విధులు నిర్వహిస్తున్నారు. హోం గార్డ్స్ తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు ఈ విధులు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి నెలా వారికి కొంత స్టైఫండ్ ఇవ్వాలని, దీంతో వారికి కొంత మేరకు ఉపాధి కల్పించినట్లవుతుందని అన్నారు. అందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్ జెండర్ల నుంచి వివరాలను సేకరించాలని అధికారులకు ఆదేశించారు. వారం, పది రోజుల పాటు వారికి అవసరమైన ప్రత్యేక శిక్షణను కూడా అందించాలని చెప్పారు. విధుల్లో ఉండే ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక యూనిఫామ్ కూడా ఉండాలని అధికారులకు సూచించారు.

# కౌశిక్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలి

ఎమ్మెల్యేలు పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య మాటల యుద్ధం రచ్చకెక్కగా, కౌశిక్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని శుక్రవారం స్పీకర్‌ను కాంగ్రెస్ మహిళా నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు హెచ్చరించారు. గతంలో టిడిపి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులకు స్ట్రాంగ్ కౌంటర్లు ఇచ్చారు. అధికారం లేకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని వారు ఆరోపించారు. గతంలో సమిధలైన బిఆర్ఎస్ నేతల జాబితాలో కౌశిక్‌రెడ్డి చేరతారని వారు ఎద్దేవా చేస్తున్నారు. బిఆర్ఎస్‌లో ఉద్యమకారుడైన జిట్టా బాలకృష్ణారెడ్డి పరిస్థితి చూశామని, ఆయన్ను అభ్యర్థిగా ఎంపిక చేసి ఖర్చులు పెట్టించాక ఆయన టికెట్ అమ్ముకున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ చేతిలో ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులు మోసపోయారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించడం విశేషం. చచ్చిన పార్టీని బ్రతికించడం కోసమే బిఆర్ఎస్ నాయకులు ఈ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అరెకపూడి గాంధీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేనని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సర్పంచ్ పదవికి కూడా సరిపోరని ఆయన కామెంట్ చేశారు. ప్రాంతీయ సెంటిమెంట్‌ను రగిల్చి బిఆర్ఎస్ క్యాష్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని అదే ఆ పార్టీ విధానమా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే అదే సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆంధ్రా సెటిలర్స్ లేకపోతే బిఆర్ఎస్ పార్టీకి అన్ని సీట్లు వచ్చేవా అని మంత్రి ధ్వజమెత్తారు. హైదరా బాద్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే బిఆర్ఎస్ ప్రధాన ఎజెండాగా కనిపిస్తోందని ఆయన ఫైర్ అయ్యారు. గురువారం జరిగిన ఘటనలో తాము తులుచుకుంటే బిఆర్ఎస్ ఉండేదా అని మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా సంయమనం పాటించాలని మంత్రి కోమటిరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద, ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడితే కౌంటర్ ఇవ్వాలని, అవసరం అయితే రోడ్ల మీద తిరగకుండా అడ్డుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీపై కౌశిక్‌రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్ అయ్యారు. కావాలనే ఆంధ్రా, తెలంగాణ అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతమా, లేక పార్టీ స్టాండా..? అని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వ్యక్తిగతమే అయితే బిఆర్ఎస్ పార్టీని నుంచి ఆ ఎమ్మెల్యేను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇళ్లే దొరికిందా అని ఆయన కామెంట్ చేశారు. కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్‌లో ఉన్న అగ్రనేతలే రెచ్చగొడుతున్నారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ శాసన సభ్యుడైన హరీశ్‌రావు కూడా ఇలాంటి సంస్కృతిని ప్రోత్సహించొద్దని ఆయన హితవు పలికారు. చీర, గాజులు అంటూ కామెంట్ చేసిన కౌశిక్‌రెడ్డికి త్వరలోనే మహిళల శక్తి ఏమిటో చూపిస్తామని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. హరీశ్‌రావు, కెటిఆర్‌ల మాయమాటలకు కౌశిక్ రెడ్డి బలవుతున్నారన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మహిళలంటే బిఆర్ఎస్ నేతలకు గౌరవం లేదని ఆయన విమర్శించారు. కౌశిక్ రెడ్డి మాటల వెనుక బిఆర్ఎస్ పెద్దలు ఉన్నారని ఆయన చెప్పారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడిన కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయాలన్న కుట్ర జరుగుతుందని ఎమ్మెల్యే యెన్నం పేర్కొన్నారు. సిఎం రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నారని, తొమ్మిది నెలల్లో ప్రపంచంలో పేరుపొందిన కంపెనీలతో ఒప్పందాలు జరిగాయన్నారు. 15 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఢిల్లీలో ప్రస్తుతం రద్దు చేసిన ఎక్సయిజ్ పాలసీ కేసులో ఆయనను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తదుపరి సీబీఐ సైతం ఆయనను ఇదే కేసులో తీహార్ జైలులో అరెస్టు చేసింది. అయితే తన అరెస్టు చట్ట వ్యతిరేకమని కేజ్రీవాల్ వాదిస్తున్నారు. ఈ కేసులో సెప్టెంబర్ 5న కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. శుక్రవారం తీర్పును జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వెలువరించింది. దీంతో సుమారు ఆరు నెలల తర్వాత కేజ్రీవాల్ జైలు నుంచి విడుదల కానున్నారు. బెయిల్ కోసం ట్రయల్ కోర్టును కేజ్రీవాల్ ఆశ్రయించలేదంటూ సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసులో కేజ్రీవాల్ నేరుగా ఢిల్లీ హైకోర్టును అనంతరం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బెయిల్ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కేజ్రీవాల్‌కు ఈడీ కేసులో బెయిల్‌ను నిష్ఫలం చేసేందుకే సీబీఐ అరెస్టు ఉద్దేశించినట్టు ఉన్నదని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ అరెస్టు సక్రమమేనని, అయినా ఆయన బెయిల్‌కు అర్హులని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొనగా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అరెస్టు అర్హతపై విభేదించారు. కేజ్రీవాల్ అరెస్టు సమాధానాలకంటే ప్రశ్నలనే ఎక్కువ రేకెత్తించిందని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ స్పష్టం చేశారు. 'అరెస్టు ఆవశ్యకత, అవసరం విషయంలో కేజ్రీవాల్ అరెస్టు ద్వారా సీబీఐ ఇచ్చిన సమాధానాలకంటే రేకెత్తించిన ప్రశ్నలే ఎక్కువ. మార్చి 2023లోనే ఆయనను ఇంటరాగేట్ చేసిన సీబీఐ ఆయనను అరెస్టు చేయడం అవసరం అని భావించలేదు. ఎన్‌ఫోర్సుమెంటు అరెస్టుపై స్టే వచ్చిన తర్వాతనే సీబీఐ చురుకుగా ముందుకు వచ్చి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. అంటే సీబీఐ 22 మాసాలపాటు కేజ్రీవాల్‌ను అరెస్టు చేయాలనుకోలేదు. అరెస్టు చేసిన సమయం సీబీఐపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తింది. కేజ్రీవాల్ బెయిల్‌ను అడ్డుకోవడంకోసమే సీబీఐ ఆయనను అరెస్టు చేసిందన్న భావన కలిగింది' అని జస్టిస్ భూయాన్ స్పష్టం చేశారు. 22 మాసాలపాటు అరెస్టు చేయని సీబీఐ ఆగమేఘాలపై అరెస్టు చేయడంలోని అర్థంకాని విషయమని ఆయన అన్నారు. 'సీబీఐ సందేహాతీతంగా వ్యవహరించాల్సింది. అక్రమంగా అరెస్టు చేశారన్న భావన కలుగకుండా చూడాల్సిన బాధ్యత సీబీఐపై ఉంది. మన దేశంలో మనం కలిగించే భావనలు ముఖ్యం. సీబీఐ ఒక పంజరంలో చిలుక అని వ్యక్తమవుతున్న భావనలను తొలగించుకోవడం ఆ సంస్థకు బాధ్యత. సీజరు భార్యలా సందేహాతీతంగా వ్యవహరించాలి' అని జస్టిస్ భూయాన్ పేర్కొన్నారు. పది లక్షల రూపాయల పూచీకత్తుపై ఆయనను విడుదల చేయనున్నారు. ఈ కేసు గురించి బహిరంగంగా వ్యాఖ్యానించరాదని సుప్రీంకోర్టు షరతు విధించింది. ముఖ్యమంత్రి తన కార్యాలయానికి వెళ్లరాదని, ఫైళ్లపై సంతకాలు చేయరాదన్న షరతులు కొనసాగుతాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను మార్చి 21న అరెస్టు చేశారు. ఆయన తీహార్ జైలులో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలో ఇదే కేసులో సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆరెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి రేవంత్ రెడ్డి నిర్ణయం

హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాన్స్‌జెండర్‌లను వలంటీర్లుగా నియమించుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు హోంగార్డ్ ప్రస్తుతం సిటీలో విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డ్ తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు ఈ విధులు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి నెలా వారికి కొంత స్టైఫండ్ ఇవ్వాలని, దీంతో వారికి కొంతమేరకు ఉపాధి కల్పించినట్లవుతుందని సిఎం రేవంత్ సూచించారు. వలంటీరులుగా ఆసక్తిగా ఉన్న ట్రాన్స్‌జెండర్‌ల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. వారం, పది రోజుల పాటు వారికి అవసరమైన ప్రత్యేక శిక్షణను కూడా అందించాలని ఆయన చెప్పారు. విధుల్లో ఉండే ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక యూనిఫాం కూడా ఉండాలని అధికారులకు సిఎం సూచించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాలకు హాజరుకండి కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి,సంజయ్‌లకు సిఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలంటూ నలుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం లేఖలు పంపించారు. 1948, సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి ఆ లేఖలో వెల్లడించారు. హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

# జమ్మూకశ్మీర్‌లో కాల్పులు.. ఇద్దరు జవాన్లు మృతి

సాయుధ బలగాలు ఉగ్రవాదులను తిప్పికొట్టాయి. అయితే, ఉగ్రవాదులు అడవుల్లో దాక్కున్నట్లు సమాచారం అందడంతో ఎన్‌కౌంటర్ ప్రదేశానికి మరిన్ని బలగాలను పంపించారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా, గత జులై లో దోడాలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులే నేటి ఎన్కౌంటర్లోనూ పాల్గొన్నట్టు అధికారులు భావిస్తున్నారు. అయితే, శనివారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు కొన్ని గంటల ముందు ఈ దాడి జరగడం గమనార్హం. ప్రధాని రేపు దోడాను సందర్శించే అవకాశం ఉంది. ఇక సెప్టెంబరు 18న దక్షిణ కాశ్మీర్ జిల్లాలైన అనంతానాగ్, పుల్వామా, షోపియాన్, కుల్గామ్ లోని 16 స్థానాలతో పాటు చీనాబ్ లోయ ప్రాంతంలోని రోదా, డిష్వార్, రాంబన్ జిల్లాల్లో ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కిస్త్వార్, లేదా, కాంబన్ జిల్లాల్లో భద్రతను పెంచారు. జనసాంద్రత ఉన్న ప్రాంతాలు, పోలింగ్ స్టేషన్ల భద్రత కోసం అదనపు బలగాలను మోహరించారు. జమ్మూ, కథువా, సాంబా జిల్లాలో సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న రెండో, మూడో దశలలో ఓటింగ్ జరగనుంది.

# ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందచేస్తున్న ప్రముఖులు

**– రూ.50 లక్షల చెక్కును అందచేసిన బాలకృష్ణ కూతురు**

ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలంగాణ వరద బాధితుల సహాయార్థం రూ.50 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ చెక్కును బాలకృష్ణ రెండో కుమార్తె తేజస్విని సిఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శుక్రవారం ఆమె హైదరాబాద్‌లోని సిఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి బాలకృష్ణ తరపున ఈ చెక్కును అందించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రకటించిన రూ.50 లక్షలను గురువారం బాలకృష్ణ చంద్రబాబుకు అందజేసిన విషయం తెలిసిందే. ఏఎంఆర్ ఇండియా రూ.కోటి విరాళంవీరితో పాటు ఏఎంఆర్ ఇండియా కంపెనీ సిఎం సహాయనిధికి రూ.ఒక కోటి విరాళం అందించింది. ఈ మేరకు కంపెనీ ఎండి ఎ.మహేశ్ కుమార్ రెడ్డి సిఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి ఈ చెక్కును అందజేయగా, వెస్టన్ కన్‌స్ట్రక్షన్ నుంచి ఆర్.సుదర్శన్‌రెడ్డి, ఎపి సంజయ్‌రెడ్డిలు కోటి రూపాయల చెక్కును సిఎం అందచేశారు. అలాగే వాక్సన్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు కె. ప్రవీణ్ పూల సిఎంకు రూ.50 లక్షల చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయం కోసం ప్రభుత్వానికి అండగా నిలుస్తూ విరాళాలు అందించిన వారిని ఈ సందర్భంగా సిఎం అభినందించారు.

# భారీ వర్షాలతో రూ.75కోట్ల నష్టం

అదే విధంగా నాలుగు ఎద్దులు, 20 గేదెలు, మూడు ఆవులు, 22 గొర్రె లు, 105 కోళ్లు మృతిచెందాయని, వాటికి సంబంధించి రూ.13.05లక్షల నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారన్నారు. వరదల కారణంగా ఏడు కచ్చా ఇళ్లు పూర్తిగా కూలాయని, రెండు పక్కా ఇళ్లు దెబ్బతిన్నాయని, 28 ఇళ్ల పైకప్పులు, గోడలు కూలిపోయాయని, 4,910 ఇళ్లు పాక్షికం గా దెబ్బతిన్నాయని, ఇంటికి రూ.16500 చొప్పున రూ.8.16కోట్లు పరిహారం అందించేలా అంచనా వేశామన్నా రు. దీంతో పాటు మూడు చెరువుల్లో 71 టన్నుల చేపలు, 31 పడవలు వరదలో కొట్టుకుపోయాయని, దీంతో రూ.1.13కోట్లు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. జిల్లాలో 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగిందని, 9068.72 హెక్టార్లలో రూ.14.43కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా 126 రోడ్లకు తాత్కాలిక మరమ్మతులకు రూ.7. 21కోట్లు, 61 కల్వర్టులు, బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మతులకు రూ.36.60లక్షలు అంచనా వేసినట్లు తెలిపారు. అదే విధంగా రోడ్లు భవనాల శాఖలో 231.90 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని వాటి మర్మతులకు రూ.1.39కోట్లు, గ్రామీణ రహదారులు 7.10 కిలోమీటర్లు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులకు రూ.4.26కోట్లు అంచనా వేశామన్నారు. ఇవేగాక 14 కల్వర్టుల మరమ్మతులకు రూ.8.40లక్షలు అవసరమన్నారు. మునిసిపాలిటీల్లో 19.58కిలోమీటర్ల రోడ్లు, 12 కల్వర్టులు దెబ్బతిన్నాయని, వాటికి రూ.6.32కోట్లు అంచనా వేశామన్నారు. వరదల కారణంగా 4,461 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వాటి ఏర్పాటుకు రూ.2.23కోట్లు, 140 కిలోమీటర్ల కండక్టర్ తీగకు రూ.70లక్షలు, 414 ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు రూ.1.80కోట్లు విద్యుత్ అధికారులు అంచనా వేశారన్నారు. జిల్లాలో నాలుగు ప్రాథమిక పాఠశాలలు, ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెండు కేజీబీవీ పాఠశాలలు, ఒక ఎంఆర్‌సీ భవనం, ఒక సోషల్ వెల్ఫేర్ హాస్టల్, నాలుగు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతులకు రూ.95.40లక్షలు అంచనా రూపొందించడం జరిగిందన్నారు. దీంతో పాటు 40 మైనర్ ఇరిగేషన్ స్కీంలు, 13 మేజర్ ఇరిగేషన్ స్కీంలు దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులకు రూ.24.30కోట్లు అవసరమన్నారు. మిషన్ భగీరథ పథకం కింద 16 ప్రదేశాల్లో 2,420 మీటర్ల పైప్‌లైన్ మరమ్మతులకు రూ.1కోటి, రెండు ప్రదేశాల్లో ఐదు మోటార్ల మర్మతులకు రూ.14.50లక్షలు, మునిసిపాలిటీల్లో 1,765 మీటర్ల పైప్‌లైన్ మరమ్మతులకు రూ.26.27లక్షలు అంచనా వేశామన్నారు. జిల్లాలో వరదల కారణంగా జరిగిన అన్ని విభాగాలకు సంబంధించిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు.

# మంచి ఉద్యోగం, ఆశించిన జీతం.. చైనా సైబర్ క్రిమినల్స్ దగ్గర ఉద్యోగం

హైదరాబాద్ : నిరుద్యోగాన్ని ఆసరాగా తీసుకుని సైబర్ నేరగాళ్లు(%జఎవతీ జతీఱఎఱఅఏశ్రీం%) కొత్తకొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ సారి కంబోడియా కేంద్రంగా నడుస్తున్న సైబర్ నేరగాళ్ల గుట్టు రట్టు చేశారు తెలంగాణ పోలీసులు. ముంబయికి చెందిన ప్రియాంక శివకుమార్ అనే ఏజెంట్‌ను శుక్రవారం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్ట్ చేసింది. ఏజెంట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిరుద్యోగ యువతే టార్గెట్‌గా మంచి ఉద్యోగం, ఆకర్షణీయమైన వేతనం అంటూ ఏజెంట్ ప్రకటనలు రిలీజ్ చేసేది. అలా ఒక్కో బాధితుడి నుంచి రూ.30 వేలు వసూలు చేసేది. బాధితులను కంబోడియాకు పంపేందుకు వీసాలు కూడా సిద్ధం చేసుకుంది. అయితే చైనాకు చెందిన ఓ సైబర్ క్రైమ్ కంపెనీ ఆమెను ఏజెంట్‌గా రిక్రూట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రియాంక.. ఇక్కడి యువతను కంబోడియాకు పంపి సొమ్ము చేసుకునేది. ఒక్కో నియామకానికి ప్రియాంకకు నేరగాళ్లు 500 డాలర్లు చెల్లిస్తున్నారు. అలా భారత్ నుంచి వెళ్తున్న వారిని సైబర్ క్రిమినల్స్‌గా మార్చి కేటుగాళ్లు.. అమాయకుల నుంచి కోట్ల రూపాయలు కాజేస్తున్నారు. ప్రియాంక మోసాన్ని గుర్తించిన కొందరు కంబోడియాకు వెళ్లిన 3 రోజులకే స్వదేశానికి తిరిగి పంపాలని వేడుకుంటున్నారు. చెప్పిన పని చేయకుంటే బాధితులను మానసికంగా హింసిస్తున్నట్లు తెలుస్తోంది. బాధితుల్లో కొందరు నిందితుల చెర నుంచి తప్పించుకున్నారు. ఉద్యోగం పేరుతో సైబర్ నేరం చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. నెలల పాటు వేధింపులకు పాల్పడిన తర్వాత తిరిగి తమ నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వాపోయారు. బిట్ కాయిన్ల రూపంలో డబ్బులు చెల్లించాలని చిత్ర హింసలకు గురి చేసినట్లు చెప్పారు. ఇలా.. సైబర్ నేరగాళ్లు డబ్బు ఆశ చూపి ఎంతోమందిని మోసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. మంచి జీవితం, విదేశాల్లో ఉద్యోగం అంటూ చేసే ప్రకటనలను నమ్మకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# పెన్షనర్లకు ఇంటి వద్దే డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : ప్రతి నెల పెన్షన్ అందుకునే పెన్షనర్లకు పోస్టల్ శాఖ శుభవార్త చెప్పింది. పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను వారి ఇంటి వద్దే అందివ్వాలని పోస్టల్ శాఖ నిర్ణయించింది. అందుకోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ పేరిట డీఎల్‌సీ 3.0 ప్రచారాన్ని చేపట్టింది. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీ నుంచి 30 తేదీ వరకు అంటే మాసం రోజుల పాటు పెన్షనర్ల ఇంటి వద్దే.. వారికి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ అందజేయాలని నిర్ణయించింది.

# ఏచూరి దేశానికి దిశానిర్దేశం

- ప్రజా చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులే కీలకం
- మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి
- సీతారాం కమ్యూనిస్టులకు ఓ ధైర్యం
- జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ






ఖమ్మం ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : దేశానికి దిశానిర్దేశం చేసే అనేక చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరించారు. వాటిలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత సీపీఐఎం కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు ప్రసంగించారు. భారతదేశ వామపక్ష ఉద్యమంలో ఓ అరుణతార రాలిందని, ఓ సిద్ధాంతకర్త, ఓ దార్శనికుణ్ణి దేశం కోల్పోయిందని అన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు కమ్యూనిస్టు నేతగా సీతారాం ఏచూరి చేసిన కృషి ఎనలేనిదన్నారు. లౌకిక, వామపక్ష పార్టీలను సమన్వయం చేస్తూ విచ్ఛిన్నకరవాదులను, ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తున్న తరుణంలో సీతారాం ఏచూరి మృతి చెందడం విషాదకరమని పేర్కొన్నారు. దేశంలో మతతత్వం ఎంత ప్రమాదకరమో..తన రచనల ద్వారా వివరించారని చెప్పారు. దేశంలో కొద్దిమంది చేతుల్లోకి సంపద పోగవుతుందని.. పేదలు, సంపన్నుల దేశంగా భారతదేశం విడిపోయిందని స్పష్టం చేసినట్లు వివరించారు. యూపీఏ%-%1, ఎన్డీఏలు ఏకపక్షంగా పాలన సాగిస్తున్న క్రమంలో పార్లమెంట్‌లో ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయించడంతో పాటు.. వాయిదా వేయించడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారని చెప్పారు. కమ్యూనిస్టు సిద్ధాంతమంటే బీజేపీ సైతం ఏచూరిని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిరదంటే ఆయన వ్యక్తిత్వం ఎంతటి మహోన్నతమో అర్థం అవుతుందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా యూపీఎస్సీ ఆలిండియా ర్యాంకర్‌గా జేఎన్‌యూ అధ్యక్షు డుగా ఆయన చూపించిన పోరాట పటిమ కీర్తించదగినదని అన్నారు. ఎమర్జెన్సీ విధించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సైతం కమ్యూనిస్టుల నేతృత్వంలో ఏచూరి పోరాటపటిమకు తలొగ్గక తప్పలేదని తెలిపారు. వర్తమాన పరిస్థితులకు అను గుణంగా రాజకీయాలను మలుస్తూ.. ఇండియా కూటమి ఆవిర్భావానికి రూపకల్పన చేసిన వారిలో ముఖ్యులు ఏచూ రి అన్నారు. ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల పరిరక్షణ చట్టం వంటి ఎన్నో ప్రజోపయోగ చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని విశ్లేషించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులను సమన్వయం చేసుకోవడంతో పాటు సాధారణ సంబంధాలను నెరపడంలోనూ ఏచూరి ముందుండేవారని చెప్పారు. మార్క్సిజం విలు వల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు.

ఏచూ రి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ప్రేరణ: బాగం హేమంతరావు సీతారాం ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ఓ ప్రేరణ, స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. 90వ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సోవియట్ యూనియన్ పతనం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏచూరి కమ్యూనిస్టులకు ఓ ధైర్యంగా ఉన్నారని తెలిపారు. ఆయన మరణం దేశ రాజకీయాలు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని అన్నారు. మార్క్సిజం లెనినిజం శాస్త్రీయమైనది అదే శాశ్వతమని తన రచనల ద్వారా నిరూపించారని తెలిపారు. భారతం, రామాయణ ఇతివృత్తాల ఆధారంగా సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ దేశ ప్రజానీకానికి ఉపయోగపడే కమ్యూనిస్టు భావజాల వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ఏచూరి అమరుడు అజరామ రుడు అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా రచనలు: కొల్లి సత్యనారాయణ భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా సీతారాం ఏచూరి రచనలు చేశారని ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ తెలిపారు. స్టడీ అండ్ స్ట్రగుల్ సిద్ధాంతాన్ని ఎస్ఎఫ్ఐ కి ఆపాదించిన ఘనత ఏచూరిదే అన్నారు. న్యాయ వ్యవస్థపైన తన అభిప్రాయాలను వెల్లడిరచడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే దుకే భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేశారని, నూతన చట్టాలు తీసుకువచ్చారని విశ్లేషణలను ఏచూరి తన రచ నలు, ఉపన్యాసాల ద్వారా వెల్లడిరచారని తెలిపారు. 1978లో ఎస్ఎఫ్ఐలో తాను పనిచేస్తున్నప్పుడు తొలిసారి ఏచూరిని కలిసినప్పుడు ఆయనలో ఆవేశం, ఉద్రేకం చూశానని, కానీ ఆ తరువాతి కాలంలో ఆయన పరిణతి పొందిన తీరు భారత రాజకీయ ముఖచిత్రాన్నే మార్చివేసిం దని అన్నారు. ప్రజా ఉద్యమం

## విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

**– డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



నిజామాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్మూర్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మామిడిపల్లి, గోవింద్ పెట్, చేపు ర్, పిప్రి, తదితర పాఠశాలలను పర్యటించి సభ్యత్వ నమోదు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయి న ఉపాధ్యాయులకు వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలని, పిఆర్సి జూలై 2023 తో గడువు ముగిసినందున వెంటనే రిపోర్టులు తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల ను సబ్స్టిట్యూట్ తో సంబంధం లేకుండా విడుదల చేయాలని, జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398/వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మరియు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు విరమించుకోవాలని, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని తక్షణమే ఎంఈఓ తో పాటు డిప్యూటీ డివో పోస్టులను భర్తీ చేయాలని తద్వారా విద్యారంగ ప్రతిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దాసు,రాసరి పెంటన్న విజయ్ కుమార్ ఏక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తో రోగ నిరోధక శక్తి పెంపుదల

**– సూపర్ వైజర్ స్వరూప రాణి**




జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : పట్టణంలోని 22వ వార్డులోని గణేష్ మండపం వద్ద శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని పోషకాహార ప్రాముఖ్యతను గురించి సూపర్వైజర్ స్వరూప రాణి తల్లులకు వివరించారు. పోషకాహారం తీసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా చిరుధాన్యాలు, బెల్లం, పల్లీలు తీసుకోవడం వలన రక్తహీనత ఉండదని వివరించారు. ఈ క్రమంలో విష జ్వరాలు ప్రబలుతున్న సమయంలో జాగ్రత్తగా ఉండాలని , తగు ఆరోగ్య సూత్రాలను పాటించాలని, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమల పెరుగుదల తగ్గి విష జ్వరాలు ,డెంగ్యూ, సోకే పరిస్థితులు తగ్గుతాయని తెలిపారు . అంగన్వాడి సెంటర్లో ప్రాథమిక ఆరోగ్యానికి కావలసిన మందులు అందుబాటులో తగినన్ని ఉన్నాయని వాటిని మాతలు,ప్రజలు, ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాధవి, స్వప్న, కళ్యాణి మరియు వార్డు లో గల తల్లులు,తండ్రులు, పిల్లలు, వార్డ్ పెద్దలు,యువత పాల్గొన్నారు.

## కువైట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : కువైట్ ప్రాంతం లో ఉండే ఫింటాస్ ప్రాంతంలో మన తెలంగాణ వాళ్లు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటానారు 9 రోజులు పూజలు చేసి 9వ రోజు నాడు అన్నదానం చేసి నిమజనం చేస్తారు ఈ కార్యక్రమం లో క్యాతం రమేష్ శేఖర్, రాజు,అనిల్, సుధాకర్, సిఎం రాజు, మహేష్ నరేష్ గణేష్ మోహన్ రాజేశ్వర్ జితేంద్ర మనోజ్ కిషోర్ మంజు అశోక్ పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

**– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : గణేష్ నిమజ్జనోత్సవానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పీలు, సి.ఐ లతో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవ%శీ% ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. నిమజ్జననకి డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వాహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాల న్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయ వంతం చేయాలని సూచించారు. శాంతి పూర్వకమైన వాతావరణంలో వినాయకుని నిమార్జనం జరగాలని దానికి ప్రజలు కూడా సహాయ సహకారాలు అందిచాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో డిఎస్పీలు రఘుచంధర్, ఉమా మహేశ్వర రావు,డిసిఆర్బీ,ఎస్బి,సీసీఎస్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అరఫ్ అలీ ఖాన్,లక్ష్మీనారాయణ,సిఐ లు వేణుగోపాల్,రవి, కృష్ణ రెడ్డి,సురేష్ ,నిరంజన్ రెడ్డి ఉన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : పట్టణంలో సోమవారం జరగనున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను చింతకుంట చెరువు వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో ఇప్పటికే గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైందని, సోమవారం మరియు మంగళవారం జరిగే ప్రధాన నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయ వంతం చేయడం ప్రతిఒక్కరం సమన్వయంతో కృషి చేయాలని కోరారు. చింతకుంట చెరువు లో భారీ మొత్తంలో విగ్రహాల నిమజ్జనం జరుగుతుందని, ప్రధానంగా నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శోభాయాత్ర సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ,రోడ్ల మరమ్మతులు, శోభయాత్ర జరిగే రహదారులలో ప్రత్యేక ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్,విద్యుత్,పోలీసు, రోడ్లు, భవనాలు,రెవిన్యూ శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏసీఎస్ రాజు, బోయిని పద్మాకర్, ఆంకర్ సుధాకర్, జిట్టవేని అరుణ్ కుమార్, టకుర్ కిషోర్ సింగ్, మమిడల రాములు, గజోజు సంతోష్, పరందం, నారెందులా శ్రీనివాస్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## గణేశుడికి నైవేద్యం సమర్పించిన భక్తులు



మోర్తాడ్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని కింగ్స్ యూత్ గణేష్ మండలి వద్ద శుక్రవారం భక్తులు వినాయకుడికి భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించి భజన భక్తి పాటలతో వినాయకుడికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ విసిరే రాళ్లు.. రేపటి మా ప్రభుత్వానికి పునాది రాళ్లు

హైదరాబాద్ : ఎన్ని రాళ్లు విసురుతావో విసురు.. ఆ రాళ్లే మళ్లీ మా ప్రభుత్వం రావడానికి పునాది రాళ్లుగా మారుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాళ్ల దాడులకు భయపడుతారు అనుకుంటున్నావేమో.. పోరాటాలు తమకు కొత్తేం కాదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కోకాపేట్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి నగ్నంగా బయటపడ్డారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయకలు వేసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారా..? లేదంటే సుమోటోగా కేసు టేకాఫ్ చేకాఫ్ చేస్తామని కోర్టు చెప్పింది. దాన్నుంచి దృష్టి మరల్చడానికి కౌశిక్ రెడ్డి మీద దాడి చేయించి కుట్ర చేస్తున్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ టాక్టిక్స్ చేస్తుంటారు. ఒక సమస్య నుంచి తప్పించుకునేందుకు కొత్త సమస్యలను సృష్టిస్తారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి మాట్లాడితే.. దాన్ని మరిపించేందుకు ఒక డ్రామా చేస్తారు. రుణమాఫీపై పోరాడితే హైడ్రా అని ఒక డ్రామా పెట్టిండు. ఖమ్మం వెళ్లి కాంగ్రెస్ ఫెయిల్యూర్‌ను ఎండగడితే రాళ్ల దాడి చేయించారు. పార్టీ ఫిరాయింపుల మీద హైకోర్టు మొట్టికాయలు వేస్తే పీఏసీ నియామకం చేసి డైవర్షన్ చేసిండు. రైతుబంధు ఎందుకు ఇస్తావలే అని అడిగితే కాళేశ్వరం లీక్ అయిందని డ్రామాలు ఆడుతారు. ఎన్ని డ్రామాలు ఆడినా తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కడుతారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**– ఇద్దరు అక్కడికక్కడే మృతి**





నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 13 : కొండమల్లేపల్లి, జడ్చర్ల, కోదాడ ప్రధాన రహదారి పీఏపల్లి మండలం చిలకమర్రి నీలం నగర్ సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కోదాడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొరుగు ధనయ్య (59) దేవరోని తండాకు చెందిన ఇస్లావత్ పారు (55) ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు అక్కడి కక్కడే మృతి చెందినట్లు సిఐ ధనంజయ్ తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# టాన్సిల్ స్టోన్స్ లక్షణాలు, నివారణకై 10 గృహ చికిత్సలు

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): మీ గొంతు సంబంధిత సమస్యలకు ఒక్కోసారి టాన్సిల్ స్టోన్స్ కూడా కారణమయ్యే అవకాశాలు లేకపోలేదు. ఉదాహరణకు, టాన్సిల్ స్టోన్స్ లక్షణాలుగా తరచుగా నోటి దుర్వాసన, చెడు శ్వాస, తీవ్రమైన నొప్పి, సాధారణ పుల్లటి రుచి అనుభూతి లేదా ఒక లోహపు రుచి ఉండే అవకాశాలు ఉన్నాయి. మీరు ఈ లక్షణాలను అనుభవిస్తున్నట్లయితే, మీరు టాన్సిల్ స్టోన్స్ సమస్యతో బాధపడుతున్నారని అర్థం. తరచుగా వీటి గురించి మీరు వింటూనే ఉంటారు, కానీ లక్షణాలు స్వయంగా అనుభవించే వారే కనుగొనగలరు. టాన్సిల్ రాళ్ల చికిత్స కోసం అనేక సహజసిద్ధమైన చికిత్సా మార్గాలు ఉన్నాయి, కాని అన్నిటికంటే ముందుగా లక్షణాలు మరియు నివారణల గురించి తెలుసుకోవడం మంచిది.టాన్సిల్స్ రాళ్ళు గొంతు వెనుకభాగంలో కండగల భాగంలో ఏర్పడే కాల్సిఫైడ్ పదార్థం యొక్క గడ్డలు వలె ఉంటాయి. ఇవి 0.3 నుండి 42 గ్రాముల మధ్య బరువు కలిగి ఉండే అవకాశాలు ఉన్నాయి, అంతేకాకుండా కాల్షియంనిక్షేపాలను కలిగి ఉంటాయి, అయితే అమ్మోనియా, భాస్వరం, మెగ్నీషియం మరియు కార్బొనేట్ వంటి ఇతర ఖనిజాలు కూడా చిన్న మొత్తాలలో ఉండవచ్చు. అనవసర పదార్థాలు లేదా చెత్త, టాన్సిల్స్ మరియు కాల్సిఫైస్ భాగంలో చిక్కుకున్నప్పుడు టాన్సిల్స్ రాళ్ళు ఏర్పడుతాయి. ఈ రాళ్ళు బాక్టీరియా, చనిపోయిన కణాలను మరియు శ్లేష్మాన్ని కూడబెట్టుకోగలవు. శరీరంలోని అనవసర పదార్థాలు సంచితం అయినప్పుడు, తెలుపు రంగులలో పాకెట్స్ ఆకృతులలో తయారయి, దీర్ఘకాలిక చెడుశ్వాస లేదా గొంతునొప్పి వంటి తీవ్రమైన సమస్యలకు కారణమవుతాయి, ఇతర టాన్సిల్ రాళ్ల లక్షణాలతో పోలిస్తే ఈ లక్షణాలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. %×ఎస్త్రవ వాశీబతీఎవ్ శీబ్‌బఎవ%క్రింది టాన్సిల్ రాళ్ళ లక్షణాలు ప్రధానమైనవి ః చెడుశ్వాస్న గొంతు మంట్న నిరంతర దగ్గ్న మ్రింగుటలో సమస్య్న చెవినొప్పి్న టాన్సిల్ వాపు్న టాన్సిల్స్ మీద తెలుపు లేదా పసుపు రంగులో శిధిలాలు పేర్కొనుటటాన్సిల్ రాళ్ళను నివారించడానికి ఉత్తమ మార్గం, మంచి నోటి పరిశుభ్రతను పాటించడం మరియు సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం. నీరు పుష్కలంగా తీసుకోవడంతోపాటు, విటమిన్లు మరియు ప్రోబయోటిక్స్ మీ శరీరానికి అందించడం ద్వారా టాన్సిల్స్ రాళ్ళలోని హానికరమైన బాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ బాక్టీరియా, ఆహార కణాలు మరియు ఇతర వ్యర్థాల సంచితం వలన సంభవిస్తుంది, కాబట్టి మీ దంతాలను తరచూ శుభ్రం చేయడం మరియు క్రమంతప్పకుండా పుక్కిలించడం లేదా గోరువెచ్చని నీటితో గొంతులో గలగరించడం వంటివి కూడా టాన్సిల్స్ రాళ్ళను నిరోధించడానికి సహాయపడగలవు.టాన్సిల్ రాళ్ల చికిత్స రాళ్ల పరిమాణంపై ఆధారపడి ఉంటుంది మరియు అవి కలిగించే అసౌకర్యం ప్రభావ స్థాయిని సూచిస్తుంది. వీటి నివారణలో, అందుబాటులోనే అనేక గృహ మరియు వైద్య చికిత్సల ఎంపికలు ఉన్నాయి. మీరు టాన్సిల్ రాళ్ళ లక్షణాలను ముందుగానే గమనిస్తే, గృహ నివారణల ద్వారానే సగం తగ్గించవచ్చు.టాన్సిల్ స్టోన్స్ నివారణకు సూచించబడిన సహజ చికిత్సలు : 1. మెడిసిన్ డ్రాపర్ఒక శుభ్రమైన మెడిసిన్ డ్రాపర్ ఉపయోగించి, దాని టిప్ టాన్సిల్స్ దగ్గరలో ఉంచేలా ప్రయత్నించి, మెడికల్ డ్రాపర్లోని రబ్బరు బల్బ్ నొక్కండి. ఇది ఒకసారి టాన్సిల్స్ ప్రాంతాన్ని తగిలాక, రబ్బర్ బల్బ్ నెమ్మదిగా వదిలి టాన్సిల్స్ రాయిని తొలగించవచ్చు. మీరు ఈ పద్ధతిలో సరైన వీక్షణను పొందడానికి ఒక చిన్న మరియు శక్తివంతమైన ఫ్లాష్లైట్ ఉపయోగించాల్సి ఉంటుంది. అంతేకాక మీ ప్రియమైనవారి సహకారం కూడా అవసరం, ఇక్కడ మీకు ఎక్కువ చేతులు అవసరం కావొచ్చు. 2. ఉప్పు నీరుగోరువెచ్చని నీటిని ఒక గ్లాసులోకి తీసుకుని, 1/2 టీస్పూన్ ఉప్పుని కరిగించి, రాళ్లను కరిగించడానికి నోటిలో ఎక్కువసేపు గలగరించండి. గలగరించేటప్పుడు అత్యల్ప ధ్వని చేయడానికి ప్రయత్నిస్తున్నారని నిర్ధారించుకోండి. ఈ పనిచేయడం వలన మీ టాన్సిల్స్ అవతలివైపు ప్రాంతానికి ఈ ద్రావకం చేరుకోవడంలో సహాయపడుతుంది, ఆ ప్రాంతంలో రాళ్ళు ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ రాళ్ళు గొంతుసమస్యలకు కారణంగా ఉంటే, ఈ పరిష్కారం నొప్పి నుండి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది3. వెల్లుల్లివెల్లుల్లి శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఒక ముడి వెల్లుల్లిరెబ్బని రోజులో పలుమార్లు చప్పరించడం ద్వారా టాన్సిల్ రాళ్ళను తొలగించడానికి సహాయపడతాయి. ఒకవేళ అలా చేయడం మీకు కష్టంగా అనిపిస్తే, చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి ప్రయత్నించండి. మిగిలిన భాగాలని గ్లాస్ నీటితో మింగేయవచ్చు.గొంతు సమస్యల నివారణ కోసం ఈ ముడివెల్లుల్లి, టాన్సిల్ రాళ్ళను తొలగించడంలో ఎంతగానో సహాయపడుతుంది. తాజా వెల్లుల్లి ముక్కలను, స్వచ్ఛమైన ముడి తేనె మరియు కాయెన్ పెప్పర్తో కలిపి తీసుకోవచ్చు. ఈ బలమైన ఔషధ మిశ్రమం ఎటువంటి సమయంలో అయినా బాక్టీరియా తొలగింపునకు సహాయం చేస్తుంది. 5. నిమ్మరసంటాన్సిల్ రాళ్లను కరిగించడానికి సహాయంచేసే క్రమంలో నిరంతరాయంగా క్రమంతప్పకుండా నిమ్మరసం తీసుకోవడం ఉత్తమంగా సూచించబడుతుంది. నిమ్మరసం యొక్క సహజ ఆమ్లత లక్షణాలు, టాన్సిల్ రాళ్ళతో సంపూర్ణంగా పోరాడే లక్షణాలను ప్రదర్శిస్తుంది. టాన్సిల్ రాళ్ళు లేదా టాన్సిల్ రాళ్ళ లక్షణాల చికిత్స కోసం, నేరుగా నిమ్మరసం త్రాగడం మంచిదిగా చెప్పబడింది. టాన్సిల్ రాళ్ళను నివారించడానికి మరియు అదనపు ఆరోగ్య ప్రయోజనాల కోసం, మీరు సాధారణంగా తీసుకునే నీటిలో కూడా నిమ్మరసం జోడించవచ్చు. ఇది మీ సాధారణ నీటికి ఒక గొప్ప, రిఫ్రెష్ రుచిని జోడించడమే కాకుండా, టాన్సిల్స్ నొప్పి నుండి ఉపశమనం లభించేలా దోహదం చేస్తుంది. 6. ఆపిల్ సైడర్ వెనిగర్ఆపిల్ సైడర్ వెనిగర్ వాడకం, మీ టాన్సిల్ రాళ్ళ సమస్యలను దూరంచేయడంలో సహాయం చేయగలదు. ఇది బలమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉండడమే కాకుండా, బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. కొన్ని సేంద్రియ ఆపిల్ సైడర్ వెనిగర్ను మోస్తరు గోరువెచ్చని నీటితో కలిపి, పుక్కిలించడం లేదా గలగరించడం చేయండి. తీవ్రంగా కాకుండా, స్వల్ప ధ్వని వచ్చేలా ఎక్కువ సేపు చేయండి. ఇలా చేయడం ద్వారా మీ టాన్సిల్స్ యొక్క లోతైన భాగాలను చేరుకోవడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ మిశ్రమానికి సహాయపడుతుంది. ఇక్కడ టాన్సిల్ రాళ్లు ఉంటాయి. క్రమంగా వీటి నొప్పి నుండి తక్షణ ఉపశమనం ఇవ్వడానికి సహాయపడగలదు. 7. యోగర్ట్యోగర్ట్ ప్రోబయోటిక్స్ కలిగి చెడు బ్యాక్టీరియా పోరాడటానికి సహాయపడే మంచి బ్యాక్టీరియాని కలిగి ఉంటుంది. టాన్సిల్స్ రాళ్ళను కరిగించడానికి క్రమం తప్పకుండా, స్నాక్స్లో భాగంగా యోగర్ట్ తీసుకోవడం ఉత్తమంగా సూచించబడింది. మీరు ప్రోబయోటిక్ ఎంపికను ఎంచుకుంటున్నారో లేదో



నిర్ధారించుకోడానికి, లేబుల్ మీద “లివ్ అండ్ యాక్టివ్ కల్చర్స్” అని రాసి ఉందో లేదో చూడండి.

లేదా ఇంగ్రిడెంట్స్ జాబితాలో ప్రోబయాటిక్ ఆప్షన్ చూడడం ద్వారా తెలుస్తుంది. మీరు సౌర్క్రాట్ లేదా కించి వంటి ఇతర ప్రోబయోటిక్ ఆహారాలను కూడా ప్రయత్నించవచ్చు. 8. యాపిల్స్ఆపిల్ మీ కడుపుకు చేరే క్రమంలోనే టాన్సిల్స్ రాళ్ళ మీద ప్రభావాలను చూపే లక్షణాలను ప్రదర్శిస్తుంది, ఆపిల్స్ ‘తేలికపాటి ఆమ్లత లక్షణాలను కలిగి బ్యాక్టీరియాను తొలగించే శక్తిని కలిగి ఉంటుంది. క్రమంగా టాన్సిల్స్ రాళ్ళను కరిగించడానికి కూడా సహాయం చేస్తుంది.

9. టూత్ బ్రష్టాన్సిల్ రాయి యొక్క స్థానం గుర్తించండి మరియు అవి తొలగే వరకు టాన్సిల్స్ ఉన్న ప్రాంతంలో టూత్ బ్రష్ కుంచెతో ఒత్తిడిని కలుగజేయండి. ఒత్తిడిని కలుగజేసాక, గోరువెచ్చని నీటిని ఉపయోగించి గలగరించడం ద్వారా తొలగించవచ్చు. 10. కాటన్ స్వాబ్(యియర్ బడ్)టాన్సిల్స్ మీద సున్నితంగా ఒత్తిడి కలుగజేయడానికి, టాన్సిల్స్ రాళ్ళ ప్రదేశాన్ని గుర్తించడానికి తడి చేసిన కాటన్ స్వాబ్స్ ఉపయోగించవచ్చు. ఈ కాటన్ స్వాబ్స్ టాన్సిల్ గోడల నుండి సున్నితంగా వాటిని తొలగించడంలో సహాయపడగలదు.

# డయాబెటిస్ (మధుమేహ) బాధితులు టమోటోలను తినవచ్చా ? అలా తినడం మంచిదా ? కాదా ?



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): డయాబెటిస్ను నిర్వహించడమనేది నిస్సందేహంగా ఒక సంక్లిష్టమైన విషయము, అలాగే డయాబెటిస్ బాధితుల పరిస్థితిని సరిగ్గా నిర్వహించగల ఉత్తమ మార్గాల్లో ఒకటి వారు అనుసరించే “డైట్” విధానం. డయాబెటిస్ రోగులు వారు తినే ఆహారాన్ని ఎల్లప్పుడూ తెలుసుకోవాలి. ఈ ఆర్టికల్లో, మేము టమోటాలకు %ఒ% మధుమేహానికి మధ్య గల సంబంధాన్ని విశ్లేషించాము.

మేము కూడా “డయాబెటిస్ బాధితులు టమోటోలను తినవచ్చా ? అలా తినడం మంచిదా ? కాదా ?” అనే ప్రశ్నకు లోతైన సమాధానం కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నాము. కాబట్టి, మీరు కూడా మాతో కలిసి మధుమేహం %ఒ% టమోటాల మధ్య గల సంబంధం గూర్చి సరైన సమాధానాలను అన్వేషించడంలో భాగం కండి.ముందుగా, టమోటోకు సంబంధించిన కొన్ని వాస్తవాలు:లి విటమిన్ %ఖ%, విటమిన్ %దీ1, దీ2 ఒ దీ%6 వంటి వివిధ విటమిన్ల కోసం ఈ టమోటాలు మంచి మూలంగా ఉన్నాయి.లి అలాగే ఐరన్, కాపర్, మాంగనీస్ %ఒ% పాస్పరస్ వంటి పలు మూలకాలకు ఇది గొప్ప మూలంగా ఉంది.లి వీటిలో ఉన్న ప్రోటీన్లు, వ్యక్తులలో ఆరోగ్యకరమైన కండరాల నిర్మాణానికి సహాయపడుతుంది.లి ఈ టమోటాలలో ఉండే మాలిబ్డినం అనే సమ్మేళనం, ఒక వ్యక్తి ఆరోగ్యాన్ని సంరక్షించే ఎంజైమ్స్ ఉత్పత్తి చేయగలవని నిర్ధారిస్తుంది.లి వీటిలో ఉండే లైకోపీన్ సమ్మేళనం, మీ శరీరానికి అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కలిగించేదిగా ఉంటుంది.లి వీటిలో చాలా తక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి.లి మధ్యస్థ పరిమాణాన్ని కలిగి ఉన్న టమోటాలో సుమారు 22 యూనిట్ల కేలరీలు, 5 గ్రాముల కార్బోహైడ్రేట్లు %ఒ% 1 గ్రాము ప్రోటీన్ను కలిగి ఉంది. వీటిలో కొవ్వు ఉండదు.డయాబెటిస్ రోగులకు టమోటాల వల్ల కలిగే ప్రయోజనాలు :- డయాబెటిస్ రోగుల కోసం టమోటాలు :మధుమేహం రోగులు పాటించే డైట్లో టమోటాలను ముఖ్య భాగంగా చేసుకోవడం వల్ల వారి శరీరంలో కలిగి ముఖ్యమైన ప్రయోజనాలేమిటో ఇప్పుడు మనము చూద్దాం: టమోటాలు చాలా తక్కువగా స్థాయిలో కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి.లి టమోటాలు చాలా తక్కువగా స్థాయిలో కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. శరీర రక్తంలో ఉన్న గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో ఈ టమోటాలు దీర్ఘకాలం పాటు సహాయపడతాయి. కేలరీలను కూడా తక్కువ మోతాదులో కలిగి ఉన్నందునలి అలాగే ఇవి కేలరీలను కూడా తక్కువ మోతాదులో కలిగి ఉన్నందున, మధుమేహ రోగులకు శరీర బరువు తగ్గడంలో సహాయకారిగా ఉంటాయి. మధుమేహ నిర్వహణలో ఇది అత్యంత ప్రభావశాలిగా ఒకటి.చెడ్డ కొలెస్ట్రాల్ %ఒ% ట్రైగ్లిజరైడ్స్ వంటి మొదలైన స్థాయిలను తగ్గించుటలోలి అంతేకాకుండా, ఈ టమోటాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చెడ్డ కొలెస్ట్రాల్ %ఒ% ట్రైగ్లిజరైడ్స్ వంటి మొదలైన స్థాయిలను తగ్గించుటలో దారితీస్తుందని పరిశోధనలో కనుగొనబడింది. టమోటాలలో ఉన్న యాంటీ-ఆక్సిడెంట్లు,లి టమోటాలలో ఉన్న యాంటీ-ఆక్సిడెంట్లు, కొన్ని ప్రధాన డయాబెటీస్ సంబంధిత సమస్యలతో వ్యవహరించడంలో కూడా సహాయపడతాయి (ప్రత్యేకించి మూత్రపిండాల విషయంలో).మధుమేహం చికిత్సలో రక్త సరఫరా అనేది చాలా మృదువుగా మారుతుంది.లి అంతేకాకుండా, మధుమేహం చికిత్సలో రక్త సరఫరా అనేది చాలా మృదువుగా మారుతుంది.శరీర ఎంజైమ్ పనితీరును మెరుగుపర్చడానికిలి శరీర ఎంజైమ్ పనితీరును మెరుగుపర్చడానికి టమోటాలలో ఉండే బీటా-కెరోటిన్ వంటి యాంటిఆక్సిడెంట్లు సహాయపడతాయి, తద్వారా డయాబెటిన్ను సమర్థవంతంగా నిర్వహించగలగుతుంది.వీటిలో గొప్ప మూలంగా ఉన్న అనేక పోషకాలులి వీటిలో గొప్ప మూలంగా ఉన్న అనేక పోషకాలు %ఒ% విటమిన్లు మీ శరీరంలో కొవ్వు చేరడాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం రోగులలో చాలా సాధారణంగా తలెత్తే హృదయ సంబంధిత సమస్యలను నివారించడంలో ఇది దీర్ఘకాలం పాటు పనిచేస్తుంది. టమోటాలలో “కెరోటినాయిడ్ లైకోపీన్” ఉనికి ఉన్న కారణంగా గుండె ఆరోగ్యానికి సపోర్టుగా ఉంటుంది. మధుమేహం కారణంగా మన శరీరంలి మధుమేహం కారణంగా మన శరీరం “లిపిడ్ పెరాక్సిడేషన్” అని పిలువబడే ఒక పరిస్థితికి గురికావచ్చు.

ఇలాంటి పరిస్థితి వల్ల, శరీర పొరలు %ఒ% ఇతర భాగాలలో ఉండే కొవ్వు స్థాయిలు చాలా వరకు దెబ్బతింటాయి. అంతేకాకుండా ఇది శరీర రోగనిరోధక వ్యవస్థ నాశనానికి దారితీస్తుంది. టమోటాలలో ఉన్న “లైకోపీన్” అనే సమ్మేళనం ఈ పరిస్థితితో పోరాడటానికి సహాయపడుతుంది.

టమోటాలలో ఉండే ఫైటోన్యూట్రియంట్స్లి ఒక వ్యక్తి మధుమేహంతో బాధపడుతున్నప్పుడు, రక్తం గడ్డకట్టే ప్రక్రియలో సహాయపడే రక్త ఫలకళలు ఒకదానికొకటి అతుక్కుని ఉండవచ్చు, ఈ కారణం చేతనే మధుమేహ రోగులు ఎక్కువగా రక్తం గడ్డ కట్టడంతో బాధపడుతుంటారు. ఈ టమోటాలలో ఉండే ఫైటోన్యూట్రియంట్స్ పై సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. చివరగా, డయాబెటీస్ రోగులలో రక్తపోటు స్థాయినిలి చివరగా, డయాబెటీస్ రోగులలో రక్తపోటు స్థాయిని స్థిరీకరించడం కూడా టమోటాలు చాలా బాగా సహాయపడుతుంది.

# వెజిటబుల్ ఇడ్లీ ఎలా చేయాలో తెలుసా?



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలు:ఇడ్లీ పిండి - 4 కప్పులుజీడిపప్పు - కొద్దిగావంటసోడా - కొద్దిగానూనె - తగినంతక్యారెట్ - 1క్యాబేజీ తురుము - పావుకప్పుబీన్స్ తురుము - పావుకప్పుకాప్సికమ్ - 1పచ్చిబఠాణీలు - పావుకప్పుకొబ్బరిపొడి - 1 స్పూన్ఉల్లిపాయ - 1ధనియాల పొడి - 1 స్పూన్కరివేపాకు - కొద్దిగాఆవాలు,

జీలకర్ర - 1/2 స్పూన్ఉప్పు - తగినంతపచ్చిమిర్చి పేస్ట్ - 1 స్పూన్తయారీ విధానం:ముందుగా బాణలిలో నూనెను వేసి వేడయ్యాక అందులో జీడిపప్పు వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే నూనెలో ఆవాలు, జీలకర్ర, కూరగాయల ముక్కలు వేసుకుని కాసేపటి వరకు వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో ఉప్పు, పచ్చిమిర్చి పేస్ట్ వంటసోడా, ధనియాల పొడి, కొబ్బరిపొడి వేసుకుని బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఇడ్లీపిండిలో కలుపుకుని ఇడ్లీ పాన్లో ఇడ్లీల్లా వేసుకుని వాటిపై జీడిపప్పు చల్లుకుని ఆవిరి మీద ఉడికించుకోవాలి. అంతే... వెజిటబుల్ ఇడ్లీ రెడీ.

# గుడ్డు ఉడికించినప్పుడు పగిలిపోతుందా. ఆలా పగిలిపోకుండా ఉండాలంటే అద్భుతమైన చిట్కా



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): గుడ్డు ఉడికించినప్పుడు పగిలిపోతుందా. ఆలా పగిలిపోకుండా ఉండాలంటే గుడ్డు ఉడికించి నీటిలో కొంచెం వెనిగర్ వేస్తే సరిపోతుంది. గుడ్డు పగలకుండా ఉడుకుతుంది.పిండి వంటలు చేసినప్పుడు నూనె ఒక్కోసారి పొంగుతూ ఉంటుంది. ఆలా పొంగకుండా ఉండాలంటే మరుగుతున్న నూనెలో తమలపాకు వేయాలి. తమలపాకు వేగాక తీసేయాలి.మిగిలిపోయిన బ్రెడ్ ని ఒవెన్ లో వేడి చేసి పొడి చేసుకొని కూరల్లో వేసుకుంటే కూరకు మంచి రుచి వస్తుంది.పులిహోర చేసినప్పుడు చాలా మందికి అన్నం ముద్దగా అయ్యిపోతుంది. ఆలా అవ్వకుండా ఉండాలంటే అన్నం ఉడికించే సమయంలో ఒక స్పూన్ నెయ్యి లేదా వెన్న వేస్తే అన్నం పొడి పొడిగా వస్తుంది.కొబ్బరి చిప్పలు తాజాగా ఉండాలంటే చిప్ప లోపల నిమ్మరసం రాయాలి. ఈ విధంగా చేయటం వలన కొబ్బరి చిప్పలు వారం రోజుల వరకు నిల్వ ఉంటాయి. కోడిగుడ్డు పెంకులను కిటికీలు,వెంటిలేషన్ దగ్గర పెడితే ఇంటిలోకి క్రిమి కీటకాలు ఏమి రావు.

కారం పురుగు పట్టకుండా ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే కారం డబ్బాలో ఇంగువ మూట వేయాలి.కొత్తిమీర,పుదీనా పచ్చడి చేసినప్పుడు రంగు మారకుండా ఉండాలంటే పచ్చడి చేసిన వెంటనే నిమ్మరసం పిండాలి.పెసరపిండిలో నిమ్మరసం కలిపి వెండి సామాను తోమితే కొత్త వాటి వలె మిలమిల మెరిసిపోతాయి.పచ్చిమిర్చి కోసినప్పుడు చేతులు మండటం సహజమే. ఆలా చేతులు మండకుండా ఉండాలంటే పంచదార కలిపిన నీటితో చేతులను కడగాలి.ఆకుకూరలను వండేటప్పుడు చిటికెడు పంచదార కలిపితే రంగు కోల్పోకుండా మంచి రుచిగా ఉంటుంది.ఉల్లిపాయలు త్వరగా వేగాలంటే చిటికెడు పంచదార వేయాలి. పంచదార వేయటం వలన మంచి కలర్,రుచి వస్తుంది.ఆమ్లెట్ వేసినపుడు మంచి రుచి రావాలంటే కొంచెం పంచదార,కొంచెం పాలు పోయాలి. ఆమ్లెట్ కి మంచి రుచి రావటమే కాకుండా బాగా పొంగుతుంది.

# పెరుగు పోహా



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసినవి అటుకులు - 125 గ్రాములు, కొబ్బరికాయ - సగం చెక్క (తరుగు), కీరదోస (ముక్కలుగా కట్ చేసి), దానిమ్మగింజలు - ఒక్కొక్కటీ ఒక్కో పావు కప్పు, పచ్చిమిర్చి - ఒకటి (సన్నటిముక్కలుగా చేసి), పెరుగు - రెండు టేబుల్స్పూన్లు, నెయ్యి - ఒకటిన్నర టీస్పూను, జీలకర్ర - అర టీస్పూను, అల్లం- చిన్నముక్క(సన్నగా తరిగి), చక్కెర - పావు టీస్పూను, ఉప్పు - సరిపడా, కొత్తిమీర - కొద్దిగా (తరుగు).తయారీవిధానంఅటుకులను పది నిమిషాలు నీళ్లల్లో నానబెట్టాలి. పాన్లో నెయ్యి వేసి వేడిచేయాలి.అందులో జీలకర్ర, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు వేసి నిమిషంపాటు వేగించాలి.నానబెట్టిన పోహాలో ఈ తాళింపును వేయాలి. మిగిలిన పదార్థాలను కూడా నానబెట్టిన అటుకుల్లో వేసి కలపాలి. దానిపై కొత్తిమీర తరుగు చల్లాలి. ఈ రెసిపీ కృష్ణాష్టమి స్పెషల్.

# వెన్న ఉండలు

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసినవి వెన్న, వరిపిండి - ఒక్కొక్కటీ ఒక్కో కప్పు, నువ్వులు - కొద్దిగా, వాము - కొద్దిగా, ఇంగువ - చిటికెడు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేగించుకోవడానికి సరిపడా. తయారీవిధానంఒక పాత్రలో బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఇంగువ, ఉప్పు, వెన్న(వైట్ బటర్ అయితే ఉప్పు జోడించాలి. సాల్టెడ్ బటర్కి ఉప్పు వాడనవసరం లేదు) వేసి చపాతీ పిండిలా మెత్తగా చేయాలి. అవసరమైతే కొద్దిగా నీటిని చిలకరించవచ్చు. ఆ పిండిముద్దను ఐదు నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత ఆ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. మూకుడులో తగినంత నూనె పోసి స్టవ్ మీద సన్నని సెగపై వేడిచేయాలి. నూనె వేడెక్కాక అందులో వెన్న ఉండల్ని వేసి బంగారువర్ణంలోకి వచ్చేదాకా వేగించి డబుల్ టిష్యూ పేపర్ మీద పోయాలి. ఇవి కరకరలాడుతూ ఎంతో రుచిగా ఉంటాయి.

# కొర్ర పులిహోర



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుకొర్రబియ్యం - ఒక కప్పు, ఆవాలు, పసుపు, మినపప్పు - ఒక టీ స్పూను చొప్పున, వేరుశనగపప్పు, క్యారెట్ తురుము - పావు కప్పు చొప్పున, కరివేపాకు - పావు కప్పు, అల్లం - అంగుళం ముక్క, పచ్చిమిర్చి - 2, నిమ్మకాయ - ఒకటి, ఉప్పు - రుచికి తగినంత, నువ్వుల నూనె - ఒక టేబుల్ స్పూను, కొత్తిమీర తరుగు - అరకప్పు.తయారుచేసే విధానం2 గంటల పాటు నానబెట్టిన కొర్ర బియ్యంలో ఒకటిన్నర కప్పుల నీరుపోసి కుక్కర్లో పొడిగా వండి పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడి చేసి ఆవాలు, మినపప్పు, వేరుశనగపప్పు, కరివేపాకు, అల్లం, పచ్చిమిర్చి తరుగు, పసుపు, క్యారెట్తురుము ఒకటి తర్వాత ఒకటి వేస్తూ వేగించాలి. తర్వాత కొర్ర అన్నంతో పాటు ఉప్పు వేసి బాగా కలిపి మూత పెట్టి కొద్దిసేపు చిన్నమంటపై ఉంచాలి. ఇప్పుడు నిమ్మరసం చల్లి, కొత్తిమీర చిలకరించి కలిపి దించేయాలి.

# ఎగ్‌తో సూప్ ఎలా చేయాలో తెలుసా?



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): గుడ్డులో విటమిన్ హృదయ సంబంధిత వ్యాధుల నుండి కాపాడుతుంది. గుడ్డులో ప్రోటీన్స్, కెరోటినాయిడ్స్, విటమిన్ బి12, న్యూటియన్స్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్డును తరుచుగా తీసుకుంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. తద్వారా రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది. ఇటువంట గుడ్డుతో సూప్ ఎలా చేయాలో తెలుసుకుందాం.కావలసిన పదార్థాలు:వెజిటబుల్ స్టాక్ - 3 కప్పులుకోడిగుడ్లు - 2పచ్చిబఠానీలు - పావుకప్పుపుట్టగొడుగులు - 3ఉప్పు - సరిపడాసోయాసాస్ - 2 స్పూన్స్తయారీ విధానం:ముందుగా వెజిటబుల్ స్టాక్ను వేడిచేసి అందులో పుట్టగొడుగుల కట్‌చేసి వేసుకోవాలి. తరువాత బఠానీలు, సోయాసాస్, ఉప్పు వేసుకుని బాగా కాసేపటి వరకు మరిగించుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో గిలకొట్టిన కోడిగుడ్లును కొద్దికొద్దిగా వేస్తూ బాగా కలుపుకుని పావుగంట పాటు ఉడికించుకోవాలి. అంతే వేడివేడి ఎగ్ సూప్ రెడీ.